సర్వే వివరాలను గోప్యంగా ఉంచాలి

- సమగ్ర సర్వేలో ప్రజలు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలి
- దరఖాస్తులోని ప్రతి ప్రశ్నపై అవగాహన కల్పించి పూరించాలి
- కలెక్టర్ సత్య శారద
- జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

గీసుగొండ: ఊకల్‌లో సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

గీసుగొండ/చెన్నారావుపేట/పర్వతగిరి, నవంబర్ 6: సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, వివరాలను గోప్యంగా ఉంచాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మండలంలోని ఊకల్ గ్రామంలో ఎన్యుమరేటర్లు వేస్తున్న స్టీకరింగ్‌ను బుధవారం ఆమె పరిశీలించి, సర్వే విధానంపై అధికారులకు సూచనలు చేశారు. సర్వేలో ప్రజలు పూర్తిస్థాయిలో భాగస్వాములై, అధికారులకు సహకరించాలని కోరారు. ఎన్యుమరేటర్లు అడిగిన సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని ఎన్యుమరేటర్లను ఆదేశించారు. సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ చేయాలన్నారు. సర్వేకు వెళ్లే వారు ఓపికతో దరఖాస్తులో ఉన్న ప్రతి ప్రశ్నను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి పూరించాలని సూచించారు. ఎన్యుమరేటర్లకు సూపర్‌వైజర్లు సూచనలు చేస్తూ సర్వే ఫాంలో ఉన్న ప్రతి ప్రశ్నకు పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు ప్రతి ఇంటిని సందర్శించి జాబితాను రూపొందించాలని, 9 నుంచి ఇంటింటా సర్వేను ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీవో ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే, కలెక్టర్ చెన్నారావుపేట మండలం పాత ముగ్దుంపురం గ్రామంలో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు సూచనలు చేశారు. బోజెర్వు గ్రామంలో కార్యదర్శి షంశోద్దీన్ ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి స్టిక్కర్లు అంటిచారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎంపీడీవో ఉన్నారు. పర్వతగిరిలోని జీపీ కార్యాలయం వద్ద సర్వేపై నిర్వహించిన అవగాహన సమావేశానికి కలెక్టర్ సత్య శారద హాజరై ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా ప్రణాళికాధికారి గోవిందరాజన్, ఎంపీడీవో శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీవో పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

కుల గణన కోసం హౌస్ స్టిక్కరింగ్

నల్లబెల్లి/ఖానాపురం/నెక్కొండ/గిర్మాజీపేట/వరంగల్‌చౌరస్తా/నర్సంపేట/దుగ్గొండి/సంగెం/వర్ధన్నపేట: కుల గణన కోసం మండలంలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు హౌస్ స్టిక్కరింగ్ కార్యక్రమం నిర్వహించారు. శనిగరంలో స్టిక్కరింగ్‌ను మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ముప్పు కృష్ణ పరిశీలించారు. ఖానాపురం మండలంలో 80 మంది సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లు అంటించారు. నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించారు. సర్వే ఫారంలో 75 ప్రశ్నలు ఉంటాయని, ఎన్యుమరేటర్లకు అందరూ సహకరించాలని అధికారులు కోరారు. నెక్కొండ మండలంలో ఎన్యుమరేటర్లు స్టిక్కరింగ్‌ను ప్రారంభించారు. ప్రతి ఇంటికి స్టిక్కర్ వేయించుకోవాలని కార్యదర్శి సదానందం కోరారు. వరంగల్ 25వ డివిజన్‌లోని 14–2 బ్లాక్‌లో సర్వేను ప్రారంభించారు. వరంగల్ 27వ డివిజన్‌లో సర్వేను ప్రారంభించగా, కార్పొరేటర్ సీహెచ్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు. వరంగల్ 13వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకున్నారు. కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి, కార్పొరేషన్ అధికారులు బిర్రు శ్రీనివాస్, సైజాదిబేగం పాల్గొన్నారు. అలాగే, 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్, సూపర్‌వైజర్ బి.నాగరాజు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలోని 24 వార్డుల్లో ఇంటింటి సర్వే ప్రారంభమైంది. దుగ్గొండి మండలంలోని బంధంపల్లి, గిర్నిబావి, తొగర్రాయిలో చేపట్టిన డోర్ స్టిక్కరింగ్‌ను ఎంపీవో మోడెం శ్రీధర్‌గౌడ్ పరిశీలించారు. సంగెం మండలం కాట్రపల్లిలో సర్వేను తహసీల్దార్ రాజ్‌కుమార్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు కచ్చితమైన సమాచారం సేకరించాలన్నారు. అన్ని గ్రామాల్లో స్టిక్కరింగ్ చేశారు. వరంగల్‌లోని 17/9 బ్లాకులో నిర్వహించిన సర్వే తీరును కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు. సర్వేకు సహకరించాలని ప్రజలను కోరారు. ఆర్ఐ లింగమూర్తి, వార్డు ఆఫీసర్లు రాజేశ్వరి, శరత్‌బాబు పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద జీపీ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ విజయ్‌సాగర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ అన్యుమరేటర్లకు సూచనలు చేశారు.

వర్ధన్నపేటలో స్టిక్కర్లు అందజేస్తున్న సిబ్బంది

నర్సంపేట పట్టణంలో సర్వే చేస్తున్న అధికారులు

'సభను జయప్రదం చేయాలి'

నర్సంపేట, నవంబర్ 6: సినారే ఆళ్ల స్వర్ణ కంకణ ప్రదానోత్సవం ఈ నెల 11న హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించనున్నట్లు కవి యోచన తెలిపారు. ఈ సభకు సంబంధించిన పోస్టర్లను నర్సంపేటలో బుధవారం ఆవిష్కరించారు. కవులు, రచయితలు లింగన్న, రాజేందర్, యాదగిరి, రాజు, యుగేంధర్, గణేశ్, గుణశేఖర్, అరుణ పాల్గొన్నారు.

రైస్‌మిల్ తనిఖీ

చెన్నారావుపేట, నవంబర్ 6: లింగాపురంలోని కార్తీకేయ రైస్ మిల్‌తోపాటు మండలంలోని పలు రైస్ మిల్లులను సివిల్ సప్లయ్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని అవకతవకలు లేకుండా ప్రభుత్వానికి అందించాలని డీఎస్‌వో కృష్ణయ్య అన్నారు. తనిఖీల్లో డీఎం సంధ్యారాణి, డీటీ మధుసూదన్, స్వప్న, కిరణ్ పాల్గొన్నారు.

మోడల్ ఇంటికి మార్కింగ్

సంగెం, నవంబర్ 6: ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి బుధవారం మార్కింగ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మోడల్ హౌస్ నిర్మించేందుకు కొలతలు తీశారు. ప్రభుత్వం మోడల్ ఇల్లు నిర్మిస్తున్నట్లు ఎంపీడీవో రవీందర్ తెలిపారు.

నెక్కొండ పోలీస్‌స్టేషన్ తనిఖీ

నెక్కొండ, నవంబర్ 6: నెక్కొండ పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ రవీందర్ బుధవారం రాత్రి తనిఖీ చేశారు. సన్నిహిత పిటిషన్లను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు. సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. పరిసరాలు, రికార్డు రూంను తనిఖీ చేశారు.

నేడు మంత్రుల పర్యటన

వర్ధన్నపేట, నవంబర్ 6: వర్ధన్నపేటలో గురువారం మంత్రులు పర్యటించనున్నారు. పట్టణంలోని వివేకానంద సెంటర్ సమీపంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా వాటర్ ట్యాంకు నిర్మాణానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే నాగరాజు హాజరై శంకుస్థాపన చేయనున్నారు. ఏర్పాట్లను అధికారులు, ఎస్సై చందర్ పరిశీలించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT PARKAL

O.S.NO. 53 OF 2024

Between:-
1. Doggila Shireesha
2. Doggila Dhatri
3. Doggila Elisha
(The Petitioner No.2 being minor rep., by his natural mother and guardian Doggila Shireesha)
..Plaintiffs

And

1. Whosoever it may concern
2. The State of Telangana through District Collector, Hanumakonda.
3. The Thasildhar, Nadikuda, Hanumakonda Dist.,
4. The Executive Engineer, Irrigation Division No.4, Mulugu District ..Defendants

PUBLIC NOTICE

It is hereby informed that the above named plaintiffs filed the above suit to declare the plaintiffs as legal heirs of late Doggila Kiran enabling the plaintiffs to get the death benefits if any. If anybody have any objection in declaring the plaintiffs as legal heirs of deceased Doggila Kiran they can file their objections before the Principal Junior Civil Judge at Parkal on 05-12- 2024 at 10.30 a.m., If no objections are received the Court grant the relief as prayed for in the suit.

//BY ORDER OF THE COURT//
Sd/- **BANDELA SWAMY**
Advocate - Parkal, Cell: 9849778043

వరల్డ్ కరాటే చాంపియన్‌షిప్‌కు ఓరుగల్లు విద్యార్థులు

పోచమ్మమైదాన్, నవంబర్ 6: పునకోషి షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 10 వరకు నిర్వహించనున్న ప్రపంచ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మణి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే విద్యార్థులు ఓరుగల్లు నుంచి పాల్గొననున్నట్లు కరాటే కోచ్ గడదాసు మణికంఠ తెలిపారు. ఈ పోటీల్లో ప్రపంచంలోని 35 దేశాల నుంచి కరాటే విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉద్యమకారులను గుర్తించాలి

నర్సంపేటరూరల్, నవంబర్ 6: సమగ్ర సర్వేలో ఉద్యమకారులను గుర్తించాలని ఉద్యమకారుల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పంజాల వెంకట్‌గౌడ్ కోరారు. బుధవారం కమ్మపల్లిలో గ్రామ అధ్యక్షుడిగా కోమాండ్ల మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఒకరి అదృశ్యం

గిర్మాజీపేట, నవంబర్ 6: కాశీబుగ్గకు చెందిన నామని రమేశ్ అదృశ్యమైనట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తున్న రమేశ్ ఈ నెల 5న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. బుధవారం రమేశ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED HELPERS

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18–30 సం||లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME

I, CHINTAKINDI SRINIVAS LAXMAN S/o Laxman Gangaram Chintakindi R/o H.No.1-7-1326, Flat No.502, Road No.5, VSM Nilayam, Advocates Colony, Hanamkonda, Hanamkonda. Have changed my name from CHINTAKINDI SRINIVAS LAXMAN to CHINTAKINDI SRINIVAS and solemnly declare.

CHANGE OF NAME

★I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మేయర్‌పై జనం అసహనం

వరంగల్, నవంబర్ 6: మేయర్ గుండు సుధారాణి సొంత డివిజన్‌లో ప్రజల నుంచి ఆగ్రహాన్ని చవిచూశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా కుటుంబ, కుల సర్వే ప్రారంభించేందుకు బుధవారం బల్దియా అధికారులు ఏర్పాటు చేసిన సమావేశానికి మేయర్ ఆలస్యంగా రావడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. చేపట్టిన సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా రావడంతో కార్యక్రమానికి వచ్చిన ప్రజలు మేయర్ సుధారాణి తీరుపై మండిపడ్డారు.

డ్రైవర్లకు రూ. 20,500 వేతనం చెల్లించాలి

వరంగల్, నవంబర్ 6: బల్దియాలో అన్ని కేటగిరీల్లో పని చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనం రూ. 20,500 చెల్లించాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేను కలిసి వినతిపత్రం అందజేశారు. గత కౌన్సిల్ తీర్మానం ప్రకారం 452 మంది కార్మికులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించి, ఏడాదిపాటు పని చేయించుకుని, వీరిలో 83 మందిని తొలగించారని తెలిపారు. వారికి ఉద్యోగావకాశం కల్పించాలని విన్నవించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య, సింగారపు బాబు, జన్ను ప్రకాశ్, బరుపట్ల మహేశ్, మారపాక అనిల్, సురేందర్, విజయ్, అరూరి శ్రీనివాస్ ఉన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

వరంగల్‌చౌరస్తా/ఖానాపురం, నవంబర్ 6: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని రంగశాయిపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డి.సంపత్‌కుమార్ అన్నారు. కళాశాల ఆవరణలో బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వీరాంజనేయ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. లైబ్రేరియన్ రాములునాయక్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై దుగ్గొండి సీఐ సాయిరమణ అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, ప్రిన్సిపాల్ గట్ల సురేందర్, డైరెక్టర్ శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పెద్ది స్వప్న పరామర్శ

నర్సంపేట రూరల్, నవంబర్ 6: మండలంలోని కమ్మపల్లికి చెందిన మాజీ సర్పంచ్ కోమాండ్ల గోపాల్‌రెడ్డి తల్లి కట్టమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బుధవారం మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పరామర్శించారు. ముందుగా కట్టమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్లుబెల్లి విజయ–ప్రతాప్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మిట్టగడుపుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నెక్కొండ, నవంబర్ 6: మండలంలోని అలంకానిపేటకు చెందిన చీకటి రవి(49) ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఇంటి నుంచి మిస్సింగ్ అయిన రవి డిండి ఆర్టీసీ బస్టాండ్‌లో గాయాలతో కనిపించాడు. అతడి బంధువులు తీసుకొచ్చి ఈ నెల 4న ఎంజీఎం దవాఖానలో చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు.

7 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

నల్లబెల్లి, నవంబర్ 6: అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ప్రశాంత్‌బాబు కథనం ప్రకారం.. విశ్వసనీ సమాచారం మేరకు ఒల్లెనర్సయ్యపల్లెలోని కదురు లింగయ్య ఇంట్లో సోదాలు చేయగా, రూ. 18,200 విలువైన 7 క్వింటాళ్ల బియ్యం లభించాయి. రుద్రగూడెం గ్రామానికి బియ్యం వ్యాపారి తూర్పాటి కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

గీసుగొండ, నవంబర్ 6: గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ మహేందర్ తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిలోని గొర్రెకుంట క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై కుమార్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురిని అదుపులో తీసుకొని, వారి నుంచి రూ. 47,500 విలువైన 1.9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

నేడు ఆయుర్వేద హాస్పిటల్‌లో ఇంటర్వ్యూలు

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 7: జీవీకే ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఈఎంఆర్ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 ఎమర్జెన్సీ సేవల విభాగంలో విధుల నిర్వహణకు అసక్తిగల అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. వరంగల్ బస్టాండ్ వద్ద ఉన్న అనంతలక్ష్మి ఆయుర్వేద హాస్పిటల్ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని జిల్లా మేనేజర్ పిట్టల రాజ్‌కుమార్ తెలిపారు. వివరాలకు 9121108726, 9948426826 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎస్‌బీఎం వినియోగంపై విచారణ

నర్సంపేటరూరల్/చెన్నారావుపేట, నవంబర్ 6: నాగుర్లపల్లి, లక్నేపల్లిలో ఎస్‌బీఎం వినియోగంపై సెంట్రల్ టీం సభ్యులు బుధవారం విచారణ చేపట్టారు. 2018లో ఆయా గ్రామాల్లో స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) పథకంలో భాగంగా ప్రజలు ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఈ మేరకు ఎస్‌బీఎం సెంట్రల్ టీం సభ్యులు రికార్డులను పరిశీలించారు. అలాగే, చెన్నారావుపేట, మండలంలోని ఖాదర్‌పేట, కోనాపురంలో మరుగుదొడ్లను కేంద్ర సభ్యులు పరిశీలించారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

ఖిలావరంగల్, నవంబర్ 06: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంటయ్య డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52 వేల మంది కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్‌యార్డు, హరితహారం, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనులు చేస్తూ గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి పది నెలలు కావొస్తున్నా పెండింగ్, కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, అశోక్, రాజేందర్, ఉస్మాన్, రమేశ్, సాయిలు, ఉపేంద్ర, యాకమ్మ, కే రాజు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

రాజేశ్(ఫైల్)

నల్లబెల్లి/దుగ్గొండి/వర్ధన్నపేట, నవంబర్ 6: జిల్లాలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. నల్లబెల్లి ఎస్సై ప్రశాంత్‌బాబు కథనం ప్రకారం.. దుగ్గొండి మండలం మల్లంపల్లికి చెందిన ఫొటోగ్రాఫర్ అర్షం రాజేశ్(27), హనుమకొండ జిల్లా శాయంపేట మండలం నేరేడుపల్లికి చెందిన మంద సాయిరాం మంగళవారం ములుగులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరిగి అర్ధరాత్రి పల్సర్ బైక్‌పై మల్లంపల్లి మీదుగా నర్సంపేట వైపు వస్తున్నారు. బోల్లోనిపల్లె వద్ద 365 జాతీయ రహదారిపై ఆగి ఉన్న డీసీఎంను ఢీకొట్టారు. దీంతో రాజేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన సాయిరాంను దవాఖానకు తరలించారు. మృతుడి సోదరుడు రాకేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే, వర్ధన్నపేట మండలం ఇల్లందలో బుధవారం సాయంత్రం రామోజీకుమ్మరిగూడెనికి చెందిన నాంపెల్లి యాదమ్మ(50) వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిని దాటుతుండగా వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో యాదమ్మ తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్

ఖానాపురం: బుధరావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రామస్వామి

ఖానాపురం/రాయపర్తి, నవంబర్ 6: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్ అన్నారు. ఖానాపురం, బుధరావుపేట, ధర్మారావుపేట, మంగళవారిపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ హరిబాబు, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సొసైటీ సీఈవో ఆంజనేయులు, డైరెక్టర్లు వేములపల్లి సునీత, సాంబయ్య, బత్తిని భాగ్యమ్మ, రాజు, బుద్ధి తిరుపతి, మేకల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. రాయపర్తి మండలంలోని కొత్తూరు, బంధన్‌పల్లి, మైలారం, రాగన్నగూడెం, బురహాన్‌పల్లి, కొండాపురం, వెంకటేశ్వరపల్లి, మైలా రం, జేతురాంతండా, జింకురాంతండా, కొండూరు, బురహాన్‌పల్లి, కిష్టాపురం, బాల్‌నాయక్‌తండా, ఊకల్, మొరిపిరాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. జాటోత్ హామ్యానాయక్, ఈ రవీందర్‌రెడ్డి, మందాడి సుదర్శన్ రెడ్డి, భూక్యా సమ్మయ్య, చిర్ర మల్లయ్య పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం'

గీసుగొండ/దుగ్గొండి, నవంబర్ 6: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, దళితుల రాజ్యాధికారం కోసం మందకృష్ణ తమతో కలిసి రావాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లా సుధాకర్ కోరారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చేస్తున్న పాదయాత్ర బుధవారం మండలకేంద్రానికి చేరుకుంది. రాష్ట్ర నాయకులు నర్సింహస్వామి, రామ్‌కుమార్, మండల అధ్యక్షుడు నాంపెల్లి శ్రీనివాస్, నాయకులు వీరాటి శ్రీనివాస్, లక్ష్మి, నాగరాజు, ఉదయ్. అనిల్, రాజేందర్, రమేశ్ పాల్గొన్నారు. అలాగే, మాల మహానాడు పాదయాత్రకు దుగ్గొండి మండలం గిర్నిబావిలో నాయకులు బందెల సదానందం, కనుకుల నర్సింహస్వామి, కునమల్ల శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు.

నాణ్యమైన పత్తిని తీసుకురావాలి

కాశీబుగ్గ, నవంబర్ 6: సీసీఐ ద్వారా మద్దతు ధర పొందాలంటే రైతులు మార్కెట్‌కు నాణ్యమైన పత్తిని తీసుకురావాని మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల సూచించారు. బుధవారం ఆమె మార్కెట్ పరిధిలోని భాగ్యలక్ష్మి, గోకుల్, లక్ష్మి, సత్యదేవ, టీఎంసీ పత్తి మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వరంగల్ మార్కెట్ పరిధిలో ప్రస్తుతానికి 16 టీఎంసీ పత్తి మిల్లులను సీసీఐ నోటిఫై చేసినట్లు తెలిపారు. ఆమె వెంట మార్కెట్ గ్రేడ్–2 కార్యదర్శులు శ్రీరామోజు రాము, అంజిత్‌రావు, అసిస్టెంట్ సెక్రటరీ రాజేందర్ ఉన్నారు.

అక్రమ నిర్మాణాల తనిఖీ

సంగెం, నవంబర్ 6: మండలంలోని తీగరాజుపల్లిలో అక్రమ నిర్మాణాలను డీఎల్పీవో వేదవతి బుధవారం పరిశీలించారు. గ్రామంలోని సర్వే నంబర్ 563లో అక్రమ నిర్మాణాలను ఎంపీవో కొమురయ్యతో కలిసి డీఎల్పీవో సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీపీలో విచారణ చేపట్టారు. తీగరాజుపల్లి ఎన్‌టీఆర్ కూడలిలో అక్రమంగా నిర్మించిన షెడ్‌ను తొలగించాలని కోరుతూ గత నెల 29న డీపీవోకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 563 సర్వే నంబర్‌లోని 10 గుంటల భూమి రూ. 2 కోట్ల విలువ ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

వరంగల్ సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

హనుమకొండ, నవంబర్ 6: వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందని, దీంతో నగర రూపురేఖలు మారనున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ నగరాభివృద్ధిపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు సంబంధించిన వివరాలను బుధవారం మీడియా సమావేశంలో ఎంపీతోపాటు మేయర్ సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారదాదేవి వెల్లడించారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మామునూరు ఎయిర్ పోర్టు త్వరలోనే సాకారం కానుందన్నారు. వరంగల్‌కు రెండు రైల్వే లైన్లు వస్తున్నాయన్నారు. వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ వెల్లడించారు. నాయిని మాట్లాడుతూ భద్రకాళి మాఢ వీధుల అభివృద్ధి, నాలాల విస్తీర్ణం, కాజీపేట ఆర్‌వోబీ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతకు చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ వరంగల్ నగరం నుంచి ఇన్ ఫ్లో ఉందని, హనుమకొండ నగరం నుంచి అవుట్ ఫ్లో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలన్నారు. సమావేశంలో బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

వివరాలు పక్కాగా నమోదు చేయాలి

మాట్లాడుతున్న జిల్లా సెక్టోరియల్ అధికారి విజయ్‌కుమార్

గిర్మాజీపేట, నవంబర్ 6: యూడైస్ ప్లస్‌లో విద్యార్థుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి టీ విజయ్‌కుమార్ సూచించారు. బుధవారం అపార్ జనరేట్, యూడైస్ ప్లస్‌పై వరంగల్, ఖిలావరంగల్ మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎంలకు స్టేషన్‌రోడ్‌లోని కృష్ణాకాలనీ హైస్కూల్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు.

'మిల్లర్ల సమస్యలను నివేదిస్తా'

ఖిలావరంగల్, నవంబర్ 6: మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని, కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆమె ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. జిల్లాలో 203 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇప్పటి వరకు 44 ప్రారంభమైనట్లు చెప్పారు. సమీక్షలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీసీవో నీరజ, డీఏవో అనురాధ, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, డీసీఎస్‌వో కిష్టయ్య, డీఎంవో సురేఖ, మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్, బండారి దామోదర్, యోగేంద్ర, బూరాల సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాల కోసమే పొలంబాట

రాయపర్తి, నవంబర్ 6: రైతాంగ సమస్యల పరిష్కారంతోపాటు ప్రయోజనాలను చేకూర్చడం కోసమే ఎన్పీడీసీఎల్ నేతృత్వంలో పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఆపరేషన్స్ వరంగల్ రూరల్ డివిజన్ డీఈ భిక్షపతి అన్నారు. బుధవారం తిర్మలాయపల్లిలో ఏఈ పెద్ది రవళీరెడ్డి సారథ్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. వర్ధన్నపేట ఏడీఈ నటరాజ్‌తో కలిసి డీఈ హాజరై రైతులకు సూచనలు చేశారు.

'సాగుదారులు సహకరించాలి'

రాయపర్తి, నవంబర్ 6: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల 12న వెంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయ(సన్నూరు) ఆవరణలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖలు ఏర్పాటు చేస్తున్న సమావేశానికి ఆలయ భూములను సాగు చేస్తున్న కౌలుదారులందరూ హాజరు కావాలని ఈవో వేణుగోపాలచార్యులు కోరారు. ఆలయ భూముల సర్వే నంబర్లు, విస్తీర్ణం, సరిహద్దుల నిర్ణయంతోపాటు భూముల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

ఘనంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

కాశీబుగ్గ, నవంబర్ 6: కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీమాస మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషకం నిర్వహించారు. అలాగే, గణపతి చండీహోమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. కార్యక్రమంలో బొగ రమేశ్, వాసం సారంగపాణి, బరుపాటి స్వప్న, అమ్మిరెడ్డి, సునీత, ఎలుగూరి కరంచంద్, ఎం సతీశ్, ఉప్పుల రవి, ఓరుగంటి కొమురయ్య, బొడకుంట్ల వైకుంఠం, పాశికంటి రమేశ్ పాల్గొన్నారు.

మార్కెట్ ఇన్‌చార్జి సూపర్‌వైజర్‌గా శ్రీనునాయక్

కాశీబుగ్గ, నవంబర్ 6: వరంగల్ లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్ ఇన్‌చార్జి సూపర్‌వైజర్‌గా శ్రీనునాయక్‌ను నియమించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న సూపర్‌వైజర్ మురళీయాదవ్ వ్యక్తిగత పనులపై సెలవులో ఉన్నారు. ఈ నెల 10 వరకు శ్రీనునాయక్ విధులు నిర్వర్తించనున్నారు.

అమ్మవారి దీవెనలు ఉండాలి: నన్నపునేని

వరంగల్‌చౌరస్తా, నవంబర్ 6: అమ్మవారి దీవెనలు ప్రజలపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఏకశిలనగర్‌లోని బుధవారం బత్తుల కిషన్–సుగుణ దంపతుల ఆధ్వర్యంలో చేపట్టిన మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు బజ్జూరి వాసు, గజ్జెల చందు, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

వర్ధన్నపేట, నవంబర్ 6: మున్సిపల్ కమిషనర్‌గా బుధవారం ఈ సుధీర్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, రాజమణి, సమ్మెట సుధీర్, మంచాల రమకృష్ణ, తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రేటర్ వరంగల్‌లో కుల గణన సర్వే షురూ..

వరంగల్, నవంబర్ 6: జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 66 డివిజన్లలో ఇంటింటి కుటుంబ, కుల సర్వే ప్రారంభమైంది. బుధవారం నుంచి మొదలైన సర్వేను మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలి మూడు రోజులు ఇంటింటికీ స్టిక్కరింగ్ వేసే ప్రక్రియను వారు పరిశీలించారు. మేయర్ 29వ డివిజన్‌లో సర్వేను లాంచనంగా ప్రారంభించారు. గ్రేటర్ వరంగల్‌లోని 2,90,969 గృహాల్లో సర్వే చేసేందుకు 1674 ఎన్యుమనేటర్లు, 168 మంది సూపర్‌వైజర్లను నియమించారు.



నర్సంపేటరూరల్: మహేశ్వరంలోని ఎస్సీ కాలనీలో గేట్‌వాల్వ్ గుంత ప్రమాదకరంగా మారింది. నాలుగేళ్ల క్రితం జీపీ ఆధ్వర్యంలో గేట్‌వాల్వ్ గుంత తీశారు. ప్రస్తుతం గేట్‌వాల్వ్ గుంత సంపులా మారింది. ప్రమాదాలు జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.